మహానుభావుల పోరాటంతోనే..స్వాతంత్ర్యం

జాతీయ జెండా ఎగరవేసిన మేయర్ , ఎమ్మెల్యేలు , కార్పొరేటర్లు

ఊరూ...వాడ త్రివర్ణ శోభిత వర్ణం...సగర్వ వందనాలతో మూడురంగుల ముప్పన్నెల పతాకం మురిసింది. ఆకాశమే హద్దుగా శాంతి సౌభ్రాతృత్వంతో దేశం పరిఢవిల్లాలంటూ కార్మిక, కర్షకం నుంచి ప్రజాక్షేత్రంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులు, సంక్షేమసంఘాల ప్రతినిధులంతా గురువారం సగర్వంతో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు.

వెంగళరావునగర్,ఆగస్టు 15 : జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 78 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. నియోజకవర్గంలోని అన్ని డివిజన్‌లలో జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్, బీఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లతో, నేతలతో కలిసి జాతీయ పతాకావిష్కరణలు గావించి జాతీయ జెండాకు వందన సమర్పణ చేశారు.

● బంజారాహిల్స్ డివిజన్‌లో మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, జూబ్లీహిల్స్ డివిజన్‌లో కార్పొరేటర్ వెల్దండ వెంకటేష్, యూసుఫ్‌గూడ డివిజన్‌లో కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, రహ్మత్‌నగర్ డివిజన్‌లో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి, వెంకటేశ్వర కాలనీ డివిజన్‌లో కార్పొరేటర్ మన్నె కవితా రెడ్డి, యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో కాంగ్రెస్ నాయకుడు వి.నవీన్ యాదవ్, రాజీవ్‌నగర్‌లో సంక్షేమ సంఘం ప్రతినిధులు, బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్‌లో పతాకావిష్కరణ గావించి జాతీయ జెండాకు వందన సమర్పణ చేస్తున్న సంస్థ ఛైర్మెన్ బాలకృష్ణ, ఎస్ఎస్ఎస్‌వీ పాఠశాలలో ఛైర్మన్ శిరీష శంకర్ పతాకావిష్కరణ గావించి జాతీయ జెండాకు వందన సమర్పణ చేశారు.

● **మైలార్‌దేవ్‌పల్లి:** భారతదేశానికి స్వాతంత్రం తీసుకొచ్చేందుకు ఎందరో మహనుభావులు ఎన్నో పోరాటాలు చేశారని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాశ్‌గౌడ్ అన్నారు. మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ఆటో స్టాండ్, దుర్గానగర్, గణేష్‌నగర్, టీఎన్‌జీవోస్ కాలనీ తదితర ప్రాంతాల్లో నిర్వహించిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఆయన ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు.

● **అత్తాపూర్‌లో...**
హైదర్‌గూడలో నిర్వహించిన కార్యక్రమంలో కార్పొరేటర్ మోండ్ర సంగీతగౌరీశంకర్ హాజరై జెండాను ఆవిష్కరించారు.

● **కాటేదాన్‌లో...**
మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని కాటేదాన్, బాబుల్‌రెడ్డినగర్, నేతాజీనగర్, ఆనంద్‌నగర్, ఆర్‌జీకే వాంబే కాలనీ, ఆర్‌జీకే పింక్ క్వార్టర్స్ తదితర ప్రాంతాల్లో జాతీయ జెండా పతాకావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి హాజరై జాతీయ జెండాను ఎగరవేశారు.

● **విజేత టాలెంట్ హై స్కూల్‌లో..** రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని లక్ష్మిగూడ విజేత టాలెంట్ హై స్కూల్‌లో ప్రిన్సిపాల్ రాజు ఆధ్వర్యంలో మైలార్‌దేవ్‌పల్లి పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ రాములు హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.

● **బండ్లగూడ:** రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో డీసీ రవికుమార్ జెండాను ఆవిష్కరించారు. బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ లతాప్రేమ్‌గౌడ్ శరత్‌చంద్ర తదితరులతో కలిసి జెండాను అవిష్కరించారు.

● **ఎర్రగడ్డ:** జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ పర్యటించి పలు చోట్ల త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు. సొసైటీ అధ్యక్షుడు మహ్మద్ జహంగీర్, సంస్థ ప్రతినిధులు ఎంఏ సత్తార్, డాక్టర్ చాంద్‌పాషా, మసీదు కమిటీకి చెందిన ఖదీర్‌సిద్ధిఖీ, నసీరుద్దీన్, సలావుద్దీన్, ఇమామ్ అబ్రార్, అబ్దుల్‌రహీం, తౌఫీఖ్, షఫియుద్దీన్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

● **తెలంగాణ పోలీస్ అకాడమీలో..** తెలంగాణ పోలీస్ అకాడమీమీ ఇన్‌చార్జి జాయింట్ డైరెక్టర్ డి.మురళిధర్ ముఖ్య అతిథిగా విచ్చేసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్లు నర్మద,సునీతామోహన్,వెంకటేశ్వర్లు,అసిస్టెంట్ డైరెక్టర్లు సుదర్శన్,వెంకట్రావ్,ప్రసాద్,వేణుగోపాల్‌రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,రమణ,భూపాల్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.


బోరబండ బస్ టెర్మినల్ చౌరస్తాలో జెండా ఎగురవేసిన ఎమ్మెల్యే మాగంటి

వెంగళరావునగర్ డివిజన్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ దేదీప్య విజయ్

వెంగళరావునగర్: బంజారాహిల్స్ డివిజన్‌లో పతాకావిష్కరణ గావించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి

హిమాయత్‌నగర్ వీధి నంబర్15లో జాతీయ జెండా ఎగరవేసి వందనం చేస్తున్న ఎమ్మెల్యే దానం నాగేందర్

పలుచోట్ల తిరంగా ర్యాలీలు

మణికొండ: మణికొండ, నార్సింగి మున్సిపాలిటీ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను మున్సిపల్ చైర్మన్లు కస్తూరి నరేందర్, మైలారం నాగపూర్ణశ్రీనివాస్‌తో పాటు నార్సింగి పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ రమణగౌడ్, ఆరోగ్యకేంద్రంలో వైద్యాధికారులు శ్రీనివాస్ ఆయా వార్డుల్లో జెండా ఆవిష్కరించారు.

● నియోజకవర్గ పరిధిలోని శంషాబాద్ మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ తన్వీరాజు, ఆయా గ్రామాలల్లో సర్పంచ్‌లు జాతీయ పతాకాన్ని ఎగురవేసి వేడుకలను జరుపుకున్నారు.

● రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఉప కమిషనర్, ఆయా వార్డులో కార్పొరేటర్లు జెండాను ఎగురవేశారు.

శంషాబాద్ పట్టణంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వెంకటేశ్వర కాలనీ డివిజన్‌లో పతాకావిష్కరణ గావించిన కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి తదితరులు

రాజేంద్రనగర్ కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన దవాఖాన ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డా.దుర్గాలత, పాల్గొన్న వైద్య సిబ్బంది

గణేష్‌నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెండా ఎగురవేసి గౌరవ వందనం చేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ , ఉపాధ్యాయులు

హిమాయత్‌నగర్‌లోని ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో..ఈస్ట్ జోన్ అడిషనల్ డీసీపీ నర్సయ్య,సుల్తాన్ బజార్ ఏసీపీ శంకర్, నారాయణగూడ పీఎస్ సీఐ చంద్రశేఖర్,స్కూల్ కరస్పాండెంట్ కట్టా ప్రభాకర్, సిబ్బంది తదితరులు

బషీర్‌బాగ్‌లో మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. – హిమాయత్‌నగర్

నార్సింగి మున్సిపాలిటీ బీఆర్ఎస్ కార్యాలయంలో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్, కమిషనర్ కృష్ణమోహన్‌రెడ్డి, కౌన్సిలర్లు,నాయకులు

గాంధీకుటీర్ బస్తీలో ఖైరతాబాద్ కార్పొరేటర్ పి.విజయారెడ్డి

తెలంగాణ పోలీస్ అకాడమీలో పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న ఇన్‌చార్జి జాయింట్ డైరెక్టర్ మురళిధర్

మంచిరేవులలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్‌పర్సన్ నాగపూర్ణ, ప్రజాప్రతినిధులు

ఎర్రగడ్డలో పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్న మాగంటి గోపీనాథ్

రాజేంద్రనగర్ బీఆర్ఎస్ కార్యాలయం వద్ద

సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జెండా ఎగరవేసిన అధ్యక్షుడు వేణుగోపాల నాయుడు, పాల్గొన్న ప్రెస్‌క్లబ్ ఉపాధ్యక్షులు శ్రీకాంతా రావు, సంయుక్త కార్యదర్శులు రమేశ్ వైట్ల, చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి ఎ. రాజేశ్, కార్యవర్గ సభ్యులు వసంత్, వి. బాపురావు, ఎం. రమాదేవి, టి. శ్రీనివాస్

అత్తాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మీరాం హారన్ అపార్ట్‌మెంట్ ఆవరణలో కార్పొరేటర్ మోండ్రా సంగీత,సహకార శాఖ రాష్ట్ర అధికారి మమత తదితరులు

సైట్-1 కాలనీ అశ్రయి మసీదు వద్ద .. మైనార్టీలు

కారు ఢీకొని విద్యార్థి మృతి

ఖైరతాబాద్, ఆగస్టు 15 : రోడ్డు దాటుతుండగా కారు ఢీకొన్న ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందాడు. ఈ ఘటన సైఫాబాద్ పోలీసు స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. భూపాలపల్లి జిల్లాకు చెందిన వంశీ (23) నిజాం కళాశాల హాస్టల్‌లో ఉంటూ ఎంఏ చదువుతున్నాడు. బుధవారం రాత్రి హాస్టల్ నుంచి బయటకు వచ్చి రోడ్డు దాటుతుండగా, కారు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ వంశీని సమీపంలో ఉన్న ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా, అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

యూసుఫ్‌గూడ డివిజన్‌లో..కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్

ఎస్ఎస్ఎస్‌వీ పాఠశాలలో..

జూబ్లీహిల్స్ డివిజన్ ఫిలింనగర్‌లో .. అబ్బురపరిచిన విద్యార్థులు

మణికొండ మున్సిపాలిటీలో జెండావిష్కరిస్తున్న చైర్మన్ కె.నరేందర్, వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్లు తదితరులు

మణికొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో


బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొషన్ కార్యాలయంలో ..

జూబ్లీహిల్స్ డివిజన్‌లో..కార్పొరేటర్ వెంకటేష్


కాటేదాన్‌లో కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి

ఎల్లారెడ్డిగూడలో జాతీయ జెండాను ఆవిష్కరించిన కార్పొరేటర్ వనం సంగీత తదితరులు

మంచిరేవుల కురుమ సంఘం ఆధ్వర్యంలో..

PUBLIC NOTICE

The General Public hereby informed that my client Yanamala Somaiah, S/o. Sri Yanamala Ramaiah, Aged about 54 years, Occ: Business, R/o. H.No. 1-11-59/1, Budvel Railway Station, Gaganpahad Village, GHMC Rajendranagar Circle, Ranga Reddy District is the absolute owner and possessor of all that Southern Portion of House bearing Municipal No. 1-11-79 (PTI No. 1115505895), admeasuring 100 yards equivalent to 83.6 Sq.mtrs, with a built up area of 542.00 Sq.feet, situated at Budvel Railway Station, Budvel Village, GHMC, Rajendranagar Circle, Ranga Reddy District by virtue of and the same is acquired through Regd. Sale Deed vide Document No. 2411/2024, Dated 15-03-2024 and the Original Link Document of the above referred property i.e., Registered Partition Deed Doct.No. 2202/2024, Dated 07-03-2024 among by Saggam Rukkum Bai, Saggam Shiva Krishna and Saggam Naveen, Registered SRO Rajendranagar pertaining to the above referred property and informed that if anybody is having any rights, claims interest on the above property or above said transactions, may approach the undersigned with Seven (7) days from the date of publication of this notice, otherwise claims or objections received after this period will not bind my client.

P.SWAMY, Advocate
Snehapuri Colony, Road No.14,
Nagole, Ranga Reddy District -500 035,
Cell: 9652498403.

పలువురికి ప్రశంసా పత్రాలు అందజేత

నిమ్స్ దవాఖాన ఇంటిగ్రేటెడ్ వెల్‌నెస్ సెంటర్, మీడియా ఇన్‌చార్జి అనుగంటి సత్యగౌడ్‌కు అరుదైన గుర్తింపు లభించింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. స్వయం ప్రతిపత్తి సంస్థగా ఉన్న నిమ్స్‌లో అందుతున్న సేవలను కలెక్టర్ గుర్తించారు. పలుసార్లు ఆస్పత్రిని సందర్శించి అక్కడి సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. – ఖైరతాబాద్, ఆగస్టు 15

సీఎం ప్రజా వ్యవహారాల సలహాదారు వేం నరేందర్ రెడ్డి చేతులమీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్రామిరెడ్డి. చిత్రంలో జిల్లా కలెక్టర్ శాశంక ఉన్నారు. – బండ్లగూడ


ఇబ్రంహిపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకుంటున్న రాజేంద్రనగర్ నాయబ్ తహసీల్దార్ రవి– బండ్లగూడ

ఖైరతాబాద్ మండల రెవెన్యూ అధికారి మహమ్మద్ నయీముద్దీన్‌కు ఉత్తమ మండల రెవెన్యూ అధికారిగా ప్రశంసా పత్రాన్ని అందజేస్తున్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి – వెంగళరావునగర్

18న పద్మాశాలి సంఘం ఎన్నికలు

ఖైరతాబాద్, ఆగస్టు 15 : తెలంగాణ పద్మాశాలి సంఘం రాష్ట్ర స్థాయి ఎన్నికలు ఈనెల 18న నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం సీనియర్ నాయకుడు బూర మల్లేశం తెలిపారు. సోమాజిగూడలో సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్‌బీనగర్‌లోని కర్నాటి గార్డెన్స్‌లో నిర్వహించే ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా 48,981 మంది తమ ఓటు హక్కును వినియోగించుకుంటారన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కోకాపేటలో రెండున్నర ఎకరాల భూమి, రూ. 5కోట్లను కేటాయించిందన్నారు. సమావేశంలో సీనియర్ జర్నలిస్టు అంకం మురళీధర్, గోవింద్, హర్ష తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలకు సత్కారం

ఖైరతాబాద్, ఆగస్టు 15 : నిత్యం రోగుల సేవల్లో నిమగ్నమై ఆస్పత్రి ఖ్యాతిని ఇనుమడింప చేస్తున్న సిబ్బందిని నిమ్స్ సత్కరించింది. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వైద్యులు, నర్సులు, ఔట్ సోర్సింగ్ కార్మికులు, ఆపరేషన్ థియేటర్ తదితర టెక్నికల్ సిబ్బంది, నలుగో తరగతి ఉద్యోగులు, డ్రైవర్లు, సెక్యూరిటీ గార్డులు ఇలా 20 విభాగాలకు చెందిన సిబ్బందికి నిమ్స్ ఆవరణలో డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప మెమోంటోలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. నిమ్స్ దవాఖానలో రోగుల కోసం అహర్నిషలు కృషి చేస్తున్న వైద్యులు, ఉద్యోగులు, సిబ్బందిని సత్కరించుకోవడం అభినందనీయమని లైజనింగ్ అధికారి డాక్టర్ మార్త రమేశ్ అన్నారు.

వ్యవసాయ వర్సిటీలో జెండా ఎగురవేస్తున్న రిజిస్ట్రార్ రఘురామిరెడ్డి తదితరులు

తిరంగా ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

సోమాజిగూడ బీఎస్‌మక్తాలో నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్ రెడ్డి

మణికొండ మున్సిపాలిటీ ల్యాంకోహిల్స్‌లో .. మున్సిపల్ వైస్ చైర్మన్ కె.నరేందర్‌రెడ్డి,స్థానిక నాయకులు